01ATP14F_01ATP14F.qxd 14-11-2024 PM 11:18 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 15 నవంబర్ 2024 పేజీలు : 04

పంచాయతీల అభివృద్ధికి కృషి

- కార్మికుల జీతాల చెల్లింపులకే ప్రాధాన్యత - మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు
- తక్షణం వినియోగంలోకి వర్మీకంపోస్టు షెడ్లు - అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు
- ప్రభాతవార్తతో అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

అప్పటి గవర్నర్ చేత బంగారుపతకాన్ని అందుకుంటున్న నాగరాజునాయుడు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామని, ముందుగా అక్కడ పనిచేసే కార్మికుల జీతాల చెల్లింపులకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని అనంతరం జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు తెలిపారు. మౌళిక సదుపాయాలైన రోడ్లు, తాగునీటి సౌకర్యం, వీధిలైట్ల ఏర్పాటు, డ్రైనేజి కాలువల నిర్వహణను ప్రణాళికలతో నిర్వహిస్తామన్నారు. 500పైన వర్మీకంపోస్టు షెడ్లు జిల్లాలో వున్నాయని, వాటిని వినియోగంలోకి తెస్తామన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. జిల్లా పంచాయతీల అభివృద్ధి, మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం....

నాగరాజునాయుడు

ప్ర : మీ ప్రస్థానం ఎలా మొదలైంది ?

జవాబు : నేను కర్నూల్ జిల్లాకు చెందిన వాసినని, గిడ్డయ్యనాయుడు, మద్దిలేటమ్మ తన తల్లిదండ్రులు, తమది వ్యవసాయ కుటుంబం, చిన్నప్పటి నుండి తమ తల్లిదండ్రులు పేదలకు, సమాజానికి సేవ చేయడం నేర్పారు. వారి స్ఫూర్తి సహకారంతో తాను కూడా ఈ రోజు ఈ స్థాయికి ఎదిగాను. నా విద్యాభ్యాసం అంతా కర్నూల్ జిల్లాలోనే సాగిందని 1988, 1992 సంవత్సరంలో పుల్లారెడ్డి కళాశాలలో బిటెక్ మెకానికల్ పూర్తి చేశాను.

ప్ర : మీరు ఎక్కడెక్కడ విధులు నిర్వహించారు ?

జవాబు : పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ఏపిపిఎస్‌సికి ప్రిపేర్ అయ్యాను. ఏపిపిఎస్‌సి ద్వారా ఉద్యోగం పొంది 1999లో బేతంచెర్ల మండలానికి ఎంపిడిఒగా విధుల్లో చేరాను. 2017 సంవత్సరం వరకు దాదాపు 18 మండలాల్లో ఎంపిడిఒగా విధులు నిర్వహించాను. 2014లో ఎన్నికల సందర్భంగా శింగనమల మండలంలో పనిచేశాను. దీంతో నాకు అనంతపురం జిల్లాతో పరిచయం ఏర్పడింది. 2017లో డ్వామా ఏపిడిగా పనిచేశాను, మెప్మా పిడిగా కూడా పనిచేశాను. ఆ సమయంలోనే ఉన్నతాధికారులు నా పని విధానాన్ని గుర్తించి డిప్యూటేషన్ మీద ఇతర డిపార్ట్‌మెంట్ల బాధ్యతలను కూడా అప్పగించారు. యూత్ వెల్ఫేర్‌కు సిఇఒగా కూడా పనిచేశాను. రెడ్‌క్రాస్ అధికారిగా పనిచేశాను. 2022 నుండి కర్నూల్ జిల్లా డిపిఒగా పనిచేశాను. ప్రస్తుతం అనంతపురం డిపిఒగా పనిచేస్తున్నా.

ప్ర : మీ సర్వీసులో గుర్తుండిపోయే సంఘటనలు ఏవైనా ఉన్నాయా ?

జవాబు : చాలా వున్నాయి. ప్రజలకు సేవ చేసినప్పుడు వారి సంక్షేమ పథకాల లబ్ది పొందినప్పుడు వారి కళ్లలో ఆనందం చూసినప్పుడు ఆ రోజున మరిచిపోను. కరోనా సమయంలో చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ సమయంలో నేను రెడ్‌క్రాస్‌కు అధికారిగా వున్నాను. వాటి ద్వారా పేదలకు అందించిన సేవలు ఎప్పటికి మరిచిపోలేను. బేతంచెర్ల మండలంలో ఓ గ్రామంలో సంవత్సరాల తరబడి రోడ్డు సౌకర్యం లేదు. అక్కడ ఆసుపత్రికి వెళ్లాలంటే కొండలు, గుట్టలు దాటుకుని వెళ్లాల్సిన దుస్థితి వుండేది. కష్టతరమైన అలాంటి ప్రాంతంలో 6 కిలోమీటర్ల వరకు రోడ్డు వేసి ప్రజల రవాణా సౌకర్యం కల్పించేందుకు విశేష కృషి చేశాను. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులో మాట్లాడి రోడ్డును వేశాను. ఆ రోడ్డు పనులు పూర్తయిన తరువాత అక్కడి ప్రజల ఆనందం చూసిన ఘటన ఇప్పటికి మరిచిపోను. కరోనా సమయంలో చేసిన సేవలకు గవర్నర్‌తో గోల్డ్ అవార్డు, ప్రశంసాపత్రాలు కూడా అందుకున్నాను. పని చేసిన ప్రతి చోట ఉత్తమ ఎంపిడిఒగా ప్రశంసాపత్రాలను అందుకున్నాను. మన పని మనం చిత్తశుద్ధితో, అంకితభావంతో చేస్తూ పోతే చాలు గుర్తింపులు, అవార్డులు అవే వస్తాయి.

ప్ర : డిపిఒగా జిల్లా అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు : ముఖ్యంగా మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాను. ప్రజలకు అందుబాటులో వుంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను. చాలా పంచాయతీల్లో ఇప్పటికీ సరైన రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు లేవు. జిల్లా సమస్యలపై అవగాహన వుంది. సిబ్బందితో సమన్వయం చేసుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తాను. పంచాయతీల్లో కార్మికులు అనందంగా వుంటేనే ఆ పంచాయతీలు కూడా అభివృద్ధి చెందుతాయి. అందుకే కార్యదర్శులకు కూడా చెప్పాను ముందుగా పంచాయతీలకు వచ్చే ఆదాయంలో ప్రతి నెలా కార్మికుల జీతాల చెల్లింపులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించాను. కార్మికులకు జీతాలు చెల్లించిన అనంతరం మిగిలిన నిధులతో అభివృద్ధి పనులు చేస్తాం, పన్నులు వసూలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, రోడ్లు, డ్రైనేజిల శుభ్రత, తాగునీటి సౌకర్యం, వీధిలైట్ల నిర్వహణ పక్కాగా చేపట్టాలి.ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, తాగునీటి ట్యాంకులు సకాలంలో శుభ్రం చేయాలి, పంచాయతీ స్థలాలు కబ్జా కాకుండా రెవెన్యూ అధికారులతో కలిసి పనిచేస్తాం. ఎక్కడైనా కబ్జా అయి వుంటే వాటిని స్వాధీనం చేసుకుంటాం. జిల్లా వ్యాప్తంగా 525 వర్మీకంపోస్టు షెడ్లు వున్నాయి. చాలా వరుక నిరుపయోగంగా వున్నాయి. వాటిని వెంటనే వినియోగంలోకి తెస్తాం

ప్ర : చాలా పంచాయతీల్లో సిబ్బందిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయన్న మాట వాస్తవమేనా ?

జవాబు : అవును కొన్ని పంచాయతీల్లో అవినీతి ఆరోపణలు వున్నాయన్న మాట వాస్తవమే. ప్రజలు తమ పనుల కోసంనఎవరికి ఏ అధికారికి కూడా ఒక్క పైసా కూడా లంచం ఇవాల్సిన పనిలేదు. మేము ఉన్నది ప్రజలకు సేవ చేయడానికి మాకు ప్రభుత్వం జీతం ఇస్తోంది. ప్రజల పనులు చేయడం మా విధి, ఎవరైనా అధికారులు, కార్యదర్శులు లంచం అడిగితే నేరుగా తమను కలవవచ్చు. అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్న అధికారులను ఉపేక్షించేలేదు. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఉన్నతాధికారులకు నివేదిక పంపించి చర్యలు తీసుకుంటాం. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో వుంటాను. ప్రజలు కూడా బాధ్యత వహించాలి. అభివృద్ధి పట్ల అధికారులు సహకరించాలి.

కుదేలవుతున్న వేరు'శని'గ రైతాంగం

- పెట్టుబడులు భూమిలోకి..నష్టాలు చేతిలోకి ! - సంక్షోభంలో జిల్లా వేరుశనగ రైతాంగం

ధర లేకపోవడంతో పొలాల్లో రాసిగా వేసిన వేరుశనగ కాయలు

నల్లమాడ నవంబర్ 14 ప్రభాతవార్త,

పదిమంది కూలీలకు పని చూపిస్తూ.. రెక్కల కష్టంతో కడుపునింపుకొని .. దేశ ప్రజల ఆకలి తీర్చే రైతన్న నేడు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయాడు. వరుసకరువులతో కుదేలవుతున్న వేరుశనగ రైతాంగానికి ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో ఆలస్యంగా వర్షాలు ప్రారంభమైనా వేరుశనగ దిగుబడి ఒకింత ఆశాజనకంగా ఉంది. గత కొన్నేళ్ళ నుండి అతివృష్టి, అనావృష్టి కారణంగా వేరుశనగ పంట చేతికి అందకపోతుండడంతో ఈ ఏడు ఉమ్మడి జిల్లాలలో సగానికి పైగా రైతులు వేరుశనగ సాగుచేయలేదు. సుమారు 4లక్షల హెక్టార్లలో పంటసాగుకు నోచుకోక బీడుభూములు దర్శనమిస్తున్నాయి. పంటసాగు కోసం రైతులు ఎకరాకు రూ.20వేలు పెట్టుబడి ఖర్చు చేశారు. గత పదేళ్ళ తర్వాత ఈ ఖరీఫ్‌లో దిగుబడులు కాస్త బాగున్నా... వేరుశనగ కాయల ధర రోజురోజుకు పడిపోవడంతో ప్రయోజనం లేకుండ పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజన్ ప్రారంభంలో 44కిలోల బస్తా ధర రూ.3500 ఉండగా, ప్రస్తుతం రూ.2వేలకు పడిపోయింది. దీనికి తోడు వ్యాపారులు సిండికేటుగా తయారై తాము చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ధర తగ్గడంతో వైరుశనగ దిగుబడిని కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోగ దిగుబడిని కళ్లాల్లోనే రాసులుగా పోసుకొని రెయ్యింబగళ్ళు కాపలా ఉంటూ రైతన్నలు పడిగాపులు కాస్తున్నారు. కరువు పరిస్థితులతో సతమతమవుతున్న రైతులకు వేరుశనగ ధర పడిపోవడం గోరుచుట్టుపై రోకటి పోటు' అన్న చందంగా మారింది. ఎకరాకు దాదాపు రూ.20వేలు ఖర్చు పెట్టి సాగుచేశారు. అయితే ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు రూ. 10వేలు కూడ వచ్చే పరిస్థితులు లేవవని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇంతింతై వటుడింతై.. అన్నట్టు ఏడాదికేడాదీ అప్పులభారం పెరుగుపోతుడడంతో వేరుశనగపంట సాగుపై రైతన్న విసుగుచెందుతున్నాడు. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయామని ఇకనుంచి వేరుశనగ పంటసాగు చేయలేమని పలువురు రైతులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 4లక్షల హెక్టార్లలో పంటసాగు చేయడం జరిగింది. బతుకుతీరు కోసం రైతన్నలు ప్రస్తుతం ప్రత్యామ్నాయం కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి సహకారం అందించి రైతాంగానికి భరోసా కల్పించాలని వారు కోరుతున్నారు.

ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు - రైతు ఖాదర్‌బాష

6ఎకరాల పొలంలో దాదాపు రూ.లక్షా20వేల పెట్టుబడితో పంట సాగుచేశాను. వేరుశనగ పంట నూర్పిడి చేసి అమ్మకానికి రాసిని సిద్ధం చేశాం. వేరుశనగ ధర తగ్గడంతో దిగుబడిని కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోగ దిగుబడిని కళ్లాల్లోనే రాసులుగా పోసుకొని రెయ్యింబగళ్ళు కాపలా కాస్తున్నాను. పంటను అమ్మేందుకు వ్యాపారుల దగ్గరకు వెళ్లగా 44కిలోల బస్తాధర రూ. 2వేలు అడుగుతున్నారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పంటను విక్రయిస్తే రూ.60వేలు మాత్రమే వస్తుంది. 40సంవత్సరాల నుంచి వ్యవసాయం చేస్తున్నాను, గత పదేళ్ళ నుంచి తీవ్రనష్టాలు వస్తున్నాయి. వేరుశనగపంట ద్వార ఇన్నాళ్ళు బ్రతుకీడ్చాము. ఇంకా పంటసాగు చేస్తే అప్పులు పెరుగుతాయే తప్ప తీరేలా లేవు. ఏమి చేసి బ్రతకాలో అర్థంకావడంలేదు.

పేదలకు పింఛన్లు 4000 పెంచడం చారిత్రాత్మకం

పుట్టపర్తి టౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త

పేదలకు ఇస్తున్న 3000 పింఛన్లను తెలుగుదేశం పార్టీ 4000 కు పెంచడం చారిత్రాత్మకమని దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయడం పట్ల శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు. గురువారం శాసనసభ సమావేశంలో పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పింఛన్లు మొత్తం పెంచి ఇచ్చిన మాట ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుపుకున్నారన్నారు. ప్రతి నెల ఒకటవ తారీఖున సుమారు 65 లక్షల కుటుంబాలకు పింఛను లబ్ది కలుగుతోందన్నారు. వైసిపి పాలనలో టిడిపి మద్దతుదారుల పింఛన్లను తొలగించారని అర్హులైన వారందరికీ పునరుద్ధించా లన్నారు. అలాగే వికలాంగులు సదరం క్యాంపుకు వెళ్లి సర్టిఫికెట్ తీసుకురావాలంటే ఇబ్బందులు పడుతున్నారని, క్యాంపులను ఆయా నియోజకవర్గ కేంద్రాలలో ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని సింధూర రెడ్డి శాసనసభలో ప్రస్తావించారు.

సింధూర రెడ్డి

భూసార పరీక్షలు, క్రిమిసంహారక పరీక్ష మరింత ఎక్కువగా జరగాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తినగర్‌లో వున్న వ్యవసాయశాఖ భూసార పరీక్షల కేంద్రాన్ని, క్రిమిసంహారక పరీక్ష కేంద్రాన్ని, ఏడి అగ్రికల్చర్ అనంతపురం కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ గురువారం పరిశీలించారు. భూసార పరీక్షలు, క్రిమి సంహారక పరీక్ష మరింత ఎక్కువగా జరగాలని వ్యవసాయశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రయోగశాలలో ఎఒల ద్వారా మట్టి నమూనా పరీక్ష చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. భూసార పరీక్ష వాహనం నిరుపయోగంగా వుంచకుండా రైతులకు ఉపయోగపడేలా వాహనానిన ఉపయోగించాలన్నారు. క్రిమిసంహారక మందుల పరీక్ష కేంద్రంలోని నిరుపయోగంగా వున్న వస్తువులను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తొలగించే ఏర్పాట్లు చేయాలని ఆవరణాన్ని శుభ్రంగా వుంచుకోవాలని ఫైర్ రిస్టింగ్ మిషన్ కండీషన్‌లో వుండేలా చూడాలన్నారు. అలాగే అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ డివిజన్ కార్యాలయానికి ఐఎస్ఒ సర్టిఫికెట్ పొందే విధంగా తయారు చేయాలని, భవన మరమ్మతులకు సంబంధించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. కార్యాలయాన్ని శుభ్రంగా వుంచుకోవాలన్నారు. పరీక్షలకు సంబంధించి నామూనాలను భద్రపరిచేందుకు రెండు గదులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇక్కడ జీతభత్యాలు తీసుకుంటూ డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఉద్యోగులను వారి డిప్యూటేషన్‌ను రద్దు చేసి ఇక్కడే కొనసాగే విధంగా చూడాలన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఎడిలు పుష్పలత, హేమావతి, రవి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

భూసారపరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

తెలుగు తమ్ముని ఇంటిపై దాడి చేసిన వ్యక్తికి అండగా మాలగుండ్ల

పోలీసుస్టేషన్‌లోకి ప్రవేశిస్తున్న మాజీ మంత్రి

సిఐతో చర్చిస్తున్న దృశ్యం

- తిట్టింది నిజమే కొట్టలేదుగా..అపద్దం అంటూ శంకర్‌నారాయణ కాళ్లు పట్టుకున్న నాటి కార్యకర్త
- గోరంట్ల పోలీసుస్టేషన్ ఎదుట టిడిపి కార్యకర్త ఆత్మహత్యాయత్నం
- గతంలో జర్నలిస్టుపై దాడి చేయమని చెప్పింది.. మాజీ మంత్రి శంకర్‌నారాయణ అనుచరులే
- నిందితుడు రంగడు వాంగ్మూలం
- చీకట్లో టిడిపి నేత ఇంటిపై చొరబడి ఆస్తి ధ్వంసం చేసి దాడి చేసిన వైసిపి నేతలు బుల్లెట్ బాబు, శ్రీనివాసులు టీం
- బెయిల్ కోసం స్టేషన్ మెట్లెక్కిన మాజీ మంత్రి మాలగుండ్ల

గోరంట్ల, నవంబర్ 14 ప్రభాతవార్త

ఒక తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇంటిపై వైసిపి పార్టీ నాయకులు దాడి చేసి ఇంటిలోని ప్రాపర్టీని ధ్వంసం చేసిన సంఘటన బాధితుల ఫిర్యాదు మేరకు 5 సెక్షన్లుగా గోరంట్ల పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయితే అలాంటి వ్యక్తులను సమర్థిస్తూ మాజీ మంత్రి శంకర్‌నారాయణ తన వర్గంతో పోలీసుస్టేషన్‌కు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే తన అనుచరులతో శంకర్‌నారాయణ పోలీసుస్టేషన్‌కు చేరుకుని సిఐ శేఖర్‌తో మాట్లాడుతూ మా అనుచరుడు ఫోన్‌లో మాట్లాడి తిట్టి నాడే తప్పా అక్కడ వెళ్లి కొట్టలేదని నమ్మించే ప్రయత్నం చేశాడు. వైసిపిలో గ్రూపులు వున్నాయని అందులో ఒక గ్రూప్ వ్యక్తులు బాధితునికి సహకరించడంతో కేసు పెట్టినట్లు వున్నాడని తెలిపారు. మాజీ మంత్రి అధికారంలో వున్నప్పుడు ఆయన అనుచరునిగా వుండి ఇటీవల టిడిపిలో చేరిన రంగడుపై దాడి జరిగి పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో దాడి చేసిన వారికి అండగా శంకర్‌నారాయణ రావడంతో మనస్థాపానికి గురై ఆగ్రహిస్తూ పోలీసుస్టేషన్‌లోనే గతంలో మీకు నేను ఎంత చేశాను ఇది మరలి ఇప్పుడు నాపై దాడి చేస్తారా అంటూ బాధితుడు మండిపడ్డాడు. ఆ సమయంలో పోలీసులు అతన్ని నీతో మళ్లీ విచారిస్తామంటూ బయటకు పంపేయడంతో పోలీసుస్టేషన్ ఎదుట బాధిత టిడిపి కార్యకర్త ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో ఆసుపత్రికి తరలించారు. అయితే గతంలో శంకర్‌నారాయణ అనుచరులు బుల్లెట్ బాబు, శంకర్‌రెడ్డి, వడ్డే శ్రీనివాసులు అనే వ్యక్తులు నాతో అనేక అక్రమాలు చేపించి కేసుల్లో ఇరికించారని కన్నీరు మున్నీరయ్యాడు.

టిడిపి కార్యకర్త ఇంటిపై దాడి కేసులో కేసు నమోదు చేశాం - సిఐ శేఖర్

మండంలోని బూదిలివాండ్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రంగడు ఇంటిపై మండలంలోని వైసిపికి చెందిన వానవోలు ఉపసర్పంచు బుల్లెట్ బాబు, ఉగ్రారంపల్లి శ్రీనివాసులుతో పాటు మరో వ్యక్తిపై బాధితులు ఈ నెల 9న ఫిర్యాదు చేశారని దీంతో గోరంట్ల పోలీసుస్టేషన్‌లో ఈ నెల 11న కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త బూదిలివాండ్లపల్లి గ్రామానికి చెందిన వడ్డే రంగడు అనే వ్యక్తి ఇంటికి ఈ నెల 9వతేదీ రాత్రి 9 గంటల సమయంలో వైసిపి నాయకులు బుల్లెట్ బాబు, శ్రీనివాసులుతో పాటు మరో వ్యక్తి దౌర్జన్య పరంగా ఇంటిలోకి చొరబడి టివితో పాటు కొన్ని వస్తువులను ధ్వంసం చేసి ఇంటి యజమాని రంగడు, అతని భార్యపై దాడి చేశారని బాధితులు ఫిర్యాదు చేయడంతో ఈ నెల 11న కేసు నమోదుచేసినట్లు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఇదివరకే అనేక కేసుల్లో నిందితునిగా వున్న బుల్లెట్ బాబు, వున్నట్లు తెలిపారు. నమోదైన కేసుల సెక్షన్ల ప్రకారం స్టేషన్ వెళ్లి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేనాయక్, గంగప్ప, వెంకటశివారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నూరుమహమ్మద్, సమర, శంకర్‌రెడ్డి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పుస్తకాలను పరిశీలిస్తున్న ఎంపి, జేసి, మేయర్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నగర పాలక సంస్థ మేయర్ వసీం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంద్భంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల జెండాను ఎంపి ఆవిష్కరించారు. అనంతరం బాలల దినోత్సవం కార్యక్రమాన్ని లైబ్రేరీ సమావేశ మందిరంలో నిర్వహించగా, విద్యార్థులకు స్వీట్స్, బిస్కెట్స్, పెన్నులు మొదలైనవి అందజేశారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీని ఎంపి, జెసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. రోజురోజుకి జిల్లా లైబ్రేరీ మరింత అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ఏమైనా అవసరం అయితే సహాయం చేస్తామన్నారు. 14 నుంచి 20వరకు నిర్వహించే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ కేశవనాయుడు, మున్సిపల్ డిప్యూటీకమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమా, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తునన ఎంపి అంబికా లక్ష్మినారాయణ

సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి : జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అట్టహాసంగా సాగిన అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు స్వాగతయాత్ర

ఇంత త్వరగా మా కష్టాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి గుర్తిస్తారనుకోలేదు

4

02ATP27_02ATP27.qxd 14-11-2024 PM 10:14 Page 1

జిపిడిపిపై అధికారులకు అవగాహన కార్యక్రమం

బ్రహ్మసముద్రం, నవంబర్ 14 ప్రభాతవార్త

పంచాయితీ కార్యదర్శిలకు అవగాహన కల్పిస్తున్నఎంపిడిఓ నందకిషోర్

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నందకిషోర్, ఈఓఆర్డి ఆర్డి రంగనాయకులు ఆధ్వర్యంలో గ్రామాలలో మౌలిక సదుపాయాలు నిర్వహణ, పారిశుద్ధ్య, వ్యర్థాల నిర్వహణ, గ్రామపంచాయితీల పాత్రను అంశాలపై మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శిలకు మండలం అధికారులకు ప్రత్యేక ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ నందకిషోర్ గ్రామ పంచాయితీల అభివృద్ధి మౌలిక సదుపాయాల నిర్వహణ, తాగునీటి వసతి, పారిశుద్ధ్యం అనుఅంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నందకిషోర్, ఈఓపిఆర్డి రంగనాయకులు, పంచాయితీ కార్యదర్శిలు మండల అధికారులు పాల్గొన్నారు.

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

బ్రహ్మసముద్రం, నవంబర్ 14 ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్స వాలు ఘనంగా ప్రారంభించారు. ఇవి ఈ నెల 20వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి హై స్కూల్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు హనుమంతరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు రవికుమార్ హాజరయ్యారు. పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారి ఎర్రిస్వామి, ఉన్నతపాఠశాల విద్యార్థులు,గ్రంథాలయపాఠకులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

కంబదూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మండల తహశీల్దార్ బాలకిషన్

మండల పరిధిలోని నూతమిడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టిసి సంస్థ సంక్షేమశాఖ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ బాలకిషన్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వనజ అక్కమ్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. నేటి బాలలే రేపటి పౌరులని అధికారులు పేర్కొన్నారు. నెహ్రూ స్వాతంత్రం అనంతరం దేశానికి చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. పిల్లలపై నెహ్రూకు ఉన్న ప్రేమ స్వచ్ఛమైందని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు,ప్రత్యేక గ్రామ వీధుల్లో ప్రత్యేక ర్యాలీ చేపడుతూ బాలల పరిరక్షణ మన అందరి బాధ్యతని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రసన్నకుమార్, ఆర్టిటి మహిళ విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మానవ హారం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీశారద విద్యానికేతన్‌లో ఘనంగా బాలల దినత్సోవ వేడుకలు

కంబదూరులోని శ్రీశారద విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకుని బాలల దినోత్సవం వేడుకలను కరస్పాండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి చేసిన సేవలను కొనియాడారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

కంబదూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

కంబదూరు గ్రంథాలయంలో 57వ జాతీయ వారోత్సవాలు జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సత్యంబాబు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలల దినోత్సవం సందర్భంగా భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్, నీలి హనుమంతరాయుడు, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కంబదూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలో గురువారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో బాగంగా నూతిమడుగు శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు కరెస్పాండెంట్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా వారు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. భారత మొదటి ప్రధానిగా దేశానికి నెహ్రూ చేసిన సేవలు మఱువలేనివని ఆయన కొనియాడారు. నెహ్రూకు పిల్లల మీద ఉన్న ప్రేమ ఆయన స్వచ్ఛమైన మనసును తెలియజేస్తుందన్నారు. క్రీడా పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలతోపాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనూష సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన రూరల్ సిఐ చిన్నగౌస్

బెలుగుప్ప, నవంబర్ 14 ప్రభాతవార్త

రికార్డులను తనిఖీ చేస్తున్న సిఐ చిన్నగౌస్

బహుమతులు అంజదేస్తున్న సిఐ చిన్నగౌస్

మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను ఉరవకొండ రూరల్ సిఐ చిన్నగౌస్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనిఖీలలో భాగంగా రికార్డులు, సిడి ఫైల్స్, పెండింగ్ కేసులు సైబర్ క్రైమ్స్ లాంటివి జరగకుండా ఉండాలని పత్రికా విలేకర్లకు తెలియజేశారు. అందులో భాగంగా జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధానమంత్రి నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. బాల బాలికలకు కూడా వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, తిమ్మరాజు, పవన్‌కుమార్, శారద, కవిత, ఎస్ఐ శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టింబక్టు కలెక్టివ్ సంస్థ 35వ వసంతాల వేడుకలు

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

టింబక్టు కలెక్టివ్ సంస్థ 35వ వసంతాల వేడుకలు మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో టింబక్టు కలెక్టివ్ సంస్థ కార్యాలయ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జన జాగృతి సంస్థ నుంచి బలరాం, ఆర్ఐడిఎస్ నుంచి భానుజ, ఆర్డిఎస్ నుంచి కిష్టప్ప, అలాగే సంస్థ చైర్ పర్సన్ బబ్లు గంగూళి, అసిస్టెంట్ డైరెక్టర్ సుకన్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టింబక్టు సంస్థ 1990 నవంబర్ 14న ప్రారంభించామని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సాఫీగా నిర్వమించడం జరుగుతుందని అన్నారు. టింబక్టివ్ క లెక్టివ్ సంస్థ, ఈ ప్రాంతంలోని అట్టడుగున ఉన్న మహిళలు, పిల్లలు, వికలాంగులు, సన్నచిన్నకారు రైతులు, దళితులు, రైతు కూలీలు, మైనార్టీలు, అందరితో కలిసి పని చేస్తుందని వారికి చేదోడు వాదుడుగా ఉంటుందని అన్నారు. అలాగే సంస్థపై సుదీర్ఘ ప్రయాణం, తమ జ్ఞాపకాలను అభిప్రాయాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. అలాగే సంస్థ ప్రమోట్ చేయబడిన, సహకార సంఘాల వారి సమాఖ్య అయిన జన చైతన్య సమైక్య నాయకులు, సంస్థతో తమ ప్రయాణం గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా, బాల బాలికలు, నృత్య ప్రదర్శనలు, ప్రత్యేకంగా నాటక రూపంలో ప్రదర్శించారు. ఇవి ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో తమతమ వృత్తులను, మరవకుండా, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో రాత్రి తోలు బొమ్మలాట, హరికథ, బయలు నాటకం, పౌరాణిక నాటకం, ఇతి వృత్తాలతో, సాంప్రదాయ కళాకారులను ప్రదర్శించే సంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రజలు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

బాలల దినోత్సవంతో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాలలో మాట్లాడుతున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో బాలల దినోత్సవంతో ఘనంగా ప్రారంభం అయ్యాయి. వారోత్సవాల ప్రారంభం వేడుకకు ముఖ్య అతిథిగా గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం ఓబులమ్మ హాజరయ్యారు. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞను చదివి ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యత బాలల దినోఓత్సవం గురించి విద్యార్థులకు వివరిస్తూ గ్రంథాలయాల అభివృద్ధికి విజ్ఞాన బాండాగారాలని, అందుకే కందుకూరి వీరేశలింగం సూక్తి చిరిగిన చొక్కా అయినా వేసుకో మంచి పుస్తకం కొనుక్కో అన్నారన్నారు. పుస్తకం చదివి మూలన పడవేస్తే విజ్ఞానం రాదని చదలు కూడా పుస్తకాన్ని తింటాయి అయినంత మాత్రాన విజ్ఞానం పొందలేమన్నారు. కావున విద్యార్థులు అందరు గ్రంథాలయాలను చక్కగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు రిటైర్డ్ టీచర్ రంగారెడ్డి గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ

కణేకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త:

ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఏడిఏ

మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఏడిఏ పద్మజా తనిఖీ చేశారు. రైతులకు ఫర్టిలైజర్ దుకాణదారులు ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ రేట్లకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడు పద్మజ హెచ్చరించారు. వారం కణేకల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫర్టిలైజర్స్ జువారి పట్ల షాపులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సందర్భంగా ఏడిఏ పద్మజ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ సంచారకులు ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎరువుల గోడౌన్లో నిలువలను రికార్డులను ఫారం సున్నా అనుమతి పత్రాలను పరిశీలించామన్నారు. ఫారం సున్నాలేని రెండు కంపెనీలకు చెందిన ఐదు రకాల ఎరువులను గుర్తించి క్రయవిక్రయాలు జరపకుండా నిలుపుదల చేశామన్నారు. నిలుపుదల చేసిన ఎరువులలో 99కేజీల పొడి ఎరువులు నల 240లీటర్ల ద్రవం ఎరువులు కలిపి రూ.4లక్షల 9835రూఎపాయలు విలువ ఉంటుందన్నారు. దుకాణాలలో రైతులకు తప్పకుండా జిఎస్టీ బిల్లులు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ వ్యవసాయ సంచారకులు ఏఓ శ్రావణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

హిందూపురం, నవంబర్ 14 ప్రభాతవార్త

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ బలరాంరెడ్డి

పట్టణంలోని బాలయేసు కళాశాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ బలరాంరెడ్డి హాజరయ్యారు బాలల దినోత్సవం సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖన ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బలరాంరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు అనంతరం బలరాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లోనూ రాణించాలని విద్యార్థి దశ నుండే దేశభక్తి అలవర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

వైభవంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

హిందూపురం టౌన్ , నవంబర్ 14 ప్రభాతవార్త



నూతనంగా ప్రతిష్టించిన అయ్యప్ప స్వామి విగ్రహం

పట్టణంలోని ముదిరెడ్డిపల్లి లో గురువారం అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన వైభవంగా జరిగింది స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం మహా మంగళ హారతి నిర్వహించారు పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

హిందూపురం టౌన్ , నవంబర్ 14 ప్రభాతవార్త

నివాళి అర్పిస్తున్న ఇనాయతుల్లా, తదితరులు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంహెచ్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో గురువారం నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రానంతరం సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా పనిచేసి దేశ అభివృద్ధిలో కీలకపాత్ర నెహ్రూ వహించారని, ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం శాంతియుత పాలన అందించడంలో నెహ్రూ ముందున్నారని, నేటి యువతకు ఆయన ఆదర్శం అని అన్నారు.

పట్టణంలో టిడిపి సభ్యత్వ నమోదు

హిందూపురం, నవంబర్ 14 ప్రభాతవార్త

సభ్యత్వ నమోదు చేస్తున్న టిడిపి నాయకులు

పట్టణంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డి, ఈ రమేష్ ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప హాజరయ్యారు అనంతరం నాయకులు సభ్యత్వ నమోదు చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు యాజమాన్యం అభినందన సభ.

డి.హీరేహాళ్, నవంబర్ 14 ప్రభాతవార్త:

విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేస్తున్న బాల మేధావి పాఠశాల యజమాన్యం.

ఉమ్మడి రాష్ట్రాల్లో దక్షిణ హిందీ ప్రచార సభ నిర్వహించిన పరీక్షల్లో బాల మేధావి ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ పాఠశాల కరెస్పాండెట్ వన్నూరు స్వామి తెలిపారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలోని కళ్యం గ్రామంలోని బాలమేధావి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆ పాఠశాల యాజమాన్యం అభినందించిన సభ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కరెస్పాడెంట్ మాట్లాడుతూ దక్షణ హిందీ ప్రచార సభ నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో కళ్యంకు చెందిన రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించిన పదవ తరగతి విద్యార్థిని సి.నవ్యతో పాటు మరో 80మంది విద్యార్లుకు అభినందన సభ ఏర్పాటుచేసి ప్రశంసా పత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాద్యాయుల బృందం మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థినికి పూలమాల, శాలువాతో సన్మానించి అబినందించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిగా హాజరైన ప్రభుత్వ హిందీ ఉపాద్యాయుడు శ్రీ ప్రవీణ్‌కుమార్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరీక్షా కేంద్రాన్ని మంజూరైన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలలో మూడవ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

దోసలుడికి గ్రామంలో బాలల దినోత్సవ వేడుకలు

గుంతకల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త

పిల్లలకు జంకానాలను అందచేస్తున్న దృశ్యం

మండలంలోని దోసలుడికి గ్రామ అంగన్‌వాడి కేంద్రాల్లో గురువారం సిడిపిఒ ఢిల్లీశ్వరి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పిల్లలకు పలు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ప్రైవేటు బ్యాంకు వారు పిల్లలకు 25 కుర్చీలు, 2 జంకానాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్‌పుష్పావతి, టీచర్‌సురేఖ, సర్పంచుజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

శాపంగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు

తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

డి.హీరేహాళ్, నవంబర్ 14 ప్రభాతవార్త:

విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రైతులు, ప్రజల పాలిట శాపంగా మారనున్నాయని సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్ మండిపడ్డారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఆయన పలు సమస్యలపై పార్టీ నాయకులతో కలిసి స్థానిక తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, మహిళలు, బాలికలు, దళితులపై జరుగుతున్న అత్యాచారాలు దాడులను వెంటనే అరికట్టాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, జమిలి ఎన్నికల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముందుగా ప్రభుత్వ కార్యాలయాలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. అనంతరం చిన్న, మధ్య తరగతి, వ్యాపార సంస్థలతో సహా అందరికి స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రక్రియకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, నివాస గృహాలకు సైతం మీటర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రైతు వ్యవసాయ పంపెసెట్లకు మీటర్లు అమర్చే ప్రక్రియను వ్యతిరేకించిన అప్పటి ప్రతిపక్షం తెదేపా వ్యతిరేకించిన విధానమును అప్పుడే మరిచారని ఆయన విమర్శిఇంచారు. నాడు విమర్శించిన తెదేపా, జనసేన, అదాని షిర్డి స్థాయి సంస్థలతో కుమ్మక్కయ్యి వేలాది కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి ఒప్పందాలు చేసుకొని మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేష్, హనుమంతు, లింగన్న, నాగేంద్ర, వెంకటేశులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

లేపాక్షి, నవంబర్ 14 ప్రభాతవార్త

నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ అధికారి జయసింహరాజు ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి జయసింహరాజు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా భారతదేశ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. ఏదరికం నిర్మూనలకు తనదైనశైలిలో ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని గ్రంథాలయ అధికారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ ర్యాలీ

లేపాక్షి, నవంబర్ 14 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన లేపాక్షితో పాటు మండలంలోని పలు అంగన్‌వాడి కేంద్రాల్లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భవతులతో కలిసి అంగన్‌వాడి కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశాల్లో సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిన్నపిల్లలను ప్రేమించేవారన్నారు. ఏ కార్యక్రమానికి నెహ్రూ వెళ్లినా చిన్నారులతోనే ఎక్కువ సమయం గడిపేవారన్నారు. అందుకోసమే జవహర్‌లాల్‌నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా గుర్తించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి ఏటా నవంబర్ 14న నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కంచిసముద్రంలో గ్రామసభ

లేపాక్షి, నవంబర్ 14 ప్రభాతవార్త

గ్రామసభలో అర్జీలను స్వీకరిస్తున్న తహశీల్దార్

మండలంలోని కంచిసముద్రంలో నవమన్యల పరిష్కారం కోసం తహశీల్దార్ సౌజన్యలక్ష్మి అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను అందచేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రామసభలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా గురువారం కంచిసముద్రంలో గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పంచాయతీ గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. మిగిలిన సమస్యలను కూడా సంబంధిత అధికారులకు పంపి పరిష్కరిస్తామన్నారు. కంచిసముద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఇళ్ల మంజూరుకు 2 వినతులు, పెన్షన్ల కోసం 13 అర్జీలు, భూ సర్వే కోసం ఒక అర్జీ వచ్చినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమీలమ్మ, నాయకులు శ్రీరామిరెడ్డి, విఆర్ఒలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

గుత్తి, నవంబర్ 14 ప్రభాతవార్త



సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతున్న దృశ్యం

నేటి స

03ATP14_03ATP14.qxd 14-11-2024 PM 11:21 Page 1

.ప్రజా సమస్యలను పరిస్కరించండి
- సిపిఎం నేతలు - ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓ ఆఫీస్ వద్ద ధర్నా

అనంతపురం, నవంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

సిపిఎం అనంతపురం నగర కమిటీల ఆధ్వర్యంలో ప్రజాపోరులో వచ్చిన ప్రజా సమస్యల పరిష్కరించాలని గురువారం స్థానిక ఆర్‌డిఓ ఆఫీస్ దగ్గర వెంకట నారాయణ, ఇర్ఫాన్ అధ్యక్షతన ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముక్య అతిథిగా సిపిఎం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యురాలు సావిత్రమ్మ, అనంతపురంనగర కార్యదర్శిలు రామిరెడ్డి, ఆర్‌వి.నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ఎన్‌డిఏ ప్రభుత్వ పరిపాలన వల్ల నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయనిచెప్పారు. నిత్యావసర సరుకులు ధరలు తగ్గించడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్‌డిఏ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ క్రూడాయిలు ధరలు అంతర్జాతీయంగా తగ్గినప్పటికీ దేశంలో పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గడం లేదని విమర్శించారు. దేశంలో మహిళలు, బాలికలు, దళితుల మీద దాడులు అత్యాచారాలు పెరిగిపోయాయి. ఈ మధ్యనే రామగిరి మండలంలో 75 ఏళ్ల మహిళ మీద కూడా అత్యాచారం జరిగింది. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగింది. వీటన్నింటిని పక్కదారి పట్టించడానికి కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభు త్వం జమిలి ఎన్ని కలనే కొత్త పేరుతో దేశంలోని ప్రజలను మోసం చేయడానికి మరొక ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు గోపాల్, ఏటిఎం నాగరాజు, ప్రకాష్, వలి, మసూద్, మహిళా సంఘం నాయకురాలు చంద్రిక, శంషాద్, డివైఎఫ్ఐ నాయకులు బాలు, నూరుల్లా, కెవిపిఎస్ నాయకులు వెంకటేష్, జీవ, రాజు, ఎన్డీఆర్ శీనా, గఫూర్ ప్రజానాట్య మండలి నాయకులు నాగేంద్ర, లక్ష్మినారాయణ, తిరుమలేష్ కాలనీ నాయకులు శంకరు,నల్లప్ప, నారాయణమ్మ, ప్రమీలమ్మ, సిద్దు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నేతలు

18న రాష్ట్రస్థాయి సెయింట్ కనకదాసు జయంతి
- పకడ్బందీగా ఏర్పాట్లు చెయ్యండి - అధికారులు, వార్డెన్లకు డిడి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

ఈనె 18న గుత్తిరోడ్డులోని కెటిఆర్ కన్వెన్షన్ హాల్‌రాష్ట్రస్థాయి పాయింట్ కనకదాస జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి ఆదేశించారు. గురువారం నగరంలోని బిసి వెల్ఫేర్ జిల్లా కార్యాలయంలో రాష్ట్రసాయి సెయింట్ కనకదాస జయంతి ఏర్పాట్లపైన అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు, వార్డెన్‌లతో డిడి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 18న రాష్ట్రస్థాయి సెయింట్ కనకదాస జయంతి వేడుకలను జిల్లాలో నిర్వహిస్తున్నామని, ఈ వేడుకలకు మంత్రులు, ఎంపి లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, బిసి వెల్ఫేర్ రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులు హాజర వుతున్నారన్నారు. కావున ఏర్పా ట్లకి సంబంధించి ఎవ రికి అప్పగించిన బాధ్యతలను వారు ప్రతి ఒక్కరు బాగా ఏర్పాట్లు చేయాలని, అం దరం కలిసికట్టుగా పనిచేసి జయప్రదం చేద్దాం అన్నా రు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, రంగమ్మ, గంగాద్రి జిల్లా కార్యాలయం పర్యవేక్షకులు నాగరత్నమ్మ, బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, రాజశేఖర్‌నాయకులు, ఠాగూర్‌లలోపాటు పలువురు వార్డెన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి

సాయి విజ్ఞాన్ పాఠశాలలో బాలల దినోత్సవం సంబరాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక మూడవ రోడ్‌లో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించ డం జరిగింది. ఇందులో పాఠ శాల డైరెక్టర్లు ఎం.పి. శ్రీని వాసు లు, సి.కరుణాకర్‌బాబు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలల దినోత్సవం ప్రత్యేకత, ప్లిలలకు ఎంతో ఇష్టమైన చాచా నెహ్రూ గొప్పతనం గురించి వివరించి ఆయన పుట్టురోజులు ఎంతో ఘనంగా చేసుకుంటామో వివరించి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా చిన్నారులు నెహ్రూ వేషధారణతో వేదికకి మరింత అందాన్ని చేకూ ర్చారు పిల్లలందరూ వివిధ రంగుల రంగుల వస్త్రధారలో ఆటపాటలతో మరింత అందాన్ని చేకూర్చారు. చిన్నారులు యొక్క తీయని మాటలతో నెహ్రూ గురించి ఎంతో చక్కగా వివరించారు. అంతేకాకుండా బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేయం జరిగింది. చివరలో జనగణమును పాడి, స్వీట్స్ పంచి కార్యక్రమాన్ని ముగించారు.

బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

రేపు మాదిగల ఆత్మీయ సమావేశం
- ఎమ్మార్పిఎస్ సీనియర్ నేత బిసిఆర్ దాస్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

ఈ నెల 16న జిల్లా కేంద్రం లోని లలిత కళాపరిషత్‌లో మాది గల ఆత్మీయ సమావేశం నిర్వ హిస్తున్నామని, ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని సీనియర్ నేత బిసిఆర్ దాస్ గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. మంద కృష్ణమాదిగ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పిఎస్‌ను స్తాపించి, నిరంతర పోరాట ఉద్యమాలు నిర్వహించిన క్రమంలో ఎస్సీ వర్గీకరణ అశువులు బాసిన, పురుగు మందు తాగి బతికిర వారు, చనిపోయిన వారు, లక్ష్యం కోసం పని చేస్తూ,రకరకాల పద్ధతులపై జైలుకెళ్లిన కార్యకర్తలు ఆకాంక్షకొరకు ప్రత్యేకంగా మాదిగ అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా ఆయన పని ఏసి జాతి గౌరవం, జాతి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఆయన ఎస్సీ వర్గీకరణ సాధించిన విజయసారధిగా మొదటిసారి జిల్లాకు విచ్చేస్తున్నందున మాదిగ ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహిస్తునా న్నమన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మార్పిఎస్ సీనియర్ నేత బిసిఆర్ దాస్

మాంటిస్సోరిలో ఘనంగా బాలల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్ నగర్, గుత్తిరోడ్‌లోని మాంటిస్సోరి పాఠశాలలో నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనారా యణరెడ్డి, నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం పాఠశాల కా ర్యదర్శి కె.మాధవి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీమహావిష్ణువు దశావతారాలను వివరిస్తూ చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకం ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది. తదుపరి వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి జీవిత చరిత్రను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పుస్తక పఠనం ద్వారా అనంతమైన విజ్ఞానాన్ని పొందవచ్చు
- గ్రంథాలయ వారోత్సవాల్లో ఎంఈఓ జయానాయక్

గ్రంథాలయ వారోత్సవాల్లో మాట్లా డుతున్న ఎంఈఓ జయానాయక్

పామిడి, నవంబర్ 14 ప్రభాతవార్త

పుస్తక పఠనం ద్వారా అనం తమైన విజ్ఞానాన్ని పొందవచ్చని ఎంఈఓ జయనాయక్ పేర్కొ న్నారు. స్థానికగ్రంథా లయంలో గురువారం మాజీ ప్రధాన మ ంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 57వ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జయనాయక్ మాట్లాడుతూ.. విద్యార్థి దశనుండే ఏకాగ్రతంతో పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కోరారు. విద్యార్థులంతా విద్యతోపాటు సమాజాన్ని చదువుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. 20వ తేది వరకూ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వెంకట లక్ష్మి, నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి గద్దల ఫౌండేషన్ రాయలసీమ ఇన్‌చార్జ్ గద్దల మల్లికార్జున, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి - సిపిఎం పార్టీ

రాప్తాడు, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలకేంద్రంలోఓనే ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ మండల కన్వీనర్ పోతులయ్య ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా, నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ విజయ్‌కుమారికి ఇవ్వడం జరిగి ంది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి టి.రామాంజినేయులు మాట్లాడుతూ.. రాప్తాడు మ ండలంలో బండమీదపల్లి గ్రామంలో వర్షాభావం వల్ల 70 గొర్రెలు నీట మున గటం, మండల వ్యాప్తంగా రైతుల పంట నష్టాలు, కరువు కాటకాల వలన అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలు కరువు జిల్లాలుగా ప్రకటించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు, వరద బాధితులకు వెంటనే సబ్సిడి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యదర్శి టి.రామాంజినేయులు, ప్రాంతీయ కమి టీ సభ్యుడు ఎం.పోతులయ్య, బి.మధు ప్రసాద్, వి.నాగేష్, బి.చంద్ర్‌శేఖర్‌రెడ్డి, పి.సుబ్బిరెడ్డి, గోవ్దన్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నేతలు

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం వేడుకలు

బాలల దినోత్సవాన్నినిర్వహిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, నవంబర్ 14 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత ప్రథమ ప్రధాని పండిత లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రోజారమణి, రాజేశ్వరి, లక్ష్మన్న పండిత నెహ్రూ జీవిత విశేషాలను, వారు భారతదేశ ఉన్నతికి చేసిన సేవలను వివరించారు. విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల దుస్తులలో ఆహ్లాదకరంగా కమ్మనైన పాటలతో అలరించారు. ఈ కార్యక్రమం రోజారమణి పాఠశాల విద్యార్థులందరికీ తీయటి పాయాసం చేపించి అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

సనపలో బాలల దినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

ఆత్మకూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప హైస్కూల్‌ల్లో గురువారం బా లల దినోత్సవం వేడు కలు ఘనంగా నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమ ంలో విద్యార్థులు దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ న ప్రూ చిత్రపటాన్నికి పూలమా లలు వేసి స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులు చాచా నెహ్రూ గురించి పాటలు,ప్రసంగాలు,దేశభక్తి గేయాలు అలపించారు. హెచ్,ఎం మాట్లాడుతూ భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినం పురష్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14వ తేదిన బాలల దినోత్సవం జరుపుకుంటామని గుర్తు చేశారు. ఆటల పోటీల్లో విజేతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలలదినోత్సవం
ముఖ్యఅతిథులుగా డీఎస్పీ,ఐసిడిఎస్ పిడి

బుక్కరాయసముద్రం, నవంబర్ 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని కేజీబీవి నందు ఐసిడిఎస్, డిసిపియు,చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో గురువారం బాలలదినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ మహాబూబ్‌భాష,ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపీడిఓ సల్మాన్,ఎంపీపీ సునీత,సర్పంచు పార్వతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఆన్లైన్ లింక్స్ గురించి పిల్లలకు జాగ్రతలు చెప్పారు. ఆన్లైన్లో ఇల్లల వారి పేర్లు వయసు డేట్ ఆఫ్ బర్త్ అడ్రస్ నమోదుచేసేటప్పుడు జాగ్రతగా ఉండాల న్నారు. ఐసిడిఎస్ పిడి శ్రీదేవి మాట్లడుతూ సమాజంలో జీవించే హక్క అందకి ఉందన్నారు. అబ్బాయి అమ్మాయి ఇద్దరు సమానమే,పిల్లల హక్కలను ఎవరికి కాలరాసే అదికారం లేదు,ఎంపీపీ సునీత మాట్లడుతూ చాచాజీ నెహ్రూ అంటే బాలలందరికి ఎంతో ఇష్టం అన్నారు. సర్పంచు పార్వతి మాట్ల డుతూ విద్యార్థులు మంచి ఉన్నత చదువులు చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు .సిడిపిఒ వాణి మాట్లడుతూ పిల్లలందరూ ఒక లక్ష్యంతో కూడిన విద్యాను అభ్యసించాలి,సిఐ కరుణాకర్ మాట్లడుతూ ఎంతోమంది దేశనాయ కులు చేసిన కృషివలన మనం ఈ రకంగా సమానహక్కలతో జీవి స్తున్నాం, భవిష్యత్తు బాగుండాలంటే ఇప్పటి నుంచి పిల్లలు మంచి విద్యను అభ్యసించాలి ఒక లక్ష్యంతో ఎదగాలన్నారు. పిల్లలపై ఎవరైనా అఘాయి త్యాలు చేస్తే చట్టం కింద 14 సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందన్నారు. ఎం పిడిఒ మాట్లడుతూ లింగ వివక్షత ఏ రకంగా ఎదుర్కోవాలి అనే అంశం గురిం చి తెలియజే శారు.ఎంఇఒ లింగానాయక్ మాట్లడుతూ నేటి బాలలే రేపటి పౌవురు సమా జంలో బాగుం డాలంటే నేటి బాలలు విద్యను అభ్యసిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ లలిత, డిసిపిఒ మంజునాథ్, శింగన మల, గార్లదిన్నె, బుక్క రాయసముద్రం ఐసిడిఎస్ సిబ్బంది,కేజీబివి ఎస్ఓ నాగవేణి,అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.ఆటలపోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.

మాట్లడుతున్న అదికారులు

నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేసిన మండల ఇంఛార్జ్ బాలాజీ

ఆత్మకూరు నవంబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు సమీపాన గల కొండపై వెలసిన శ్రీ మలోబుల లక్ష్మినరసింహ స్వామి కొండపైన మండల టిడిపి మండల ఇన్‌ఛార్జ్ బాలాజీ నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకొ నుటకు వచ్చే భక్తులకు నీటి సమస్య ఉందని తెలియజేయడం జరిగి ందన్నారు. రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో భక్తుల నీటి అవసరాలు తీర్చుటకు 10 లక్షల నిధులు మంజూరు చేశారని పేర్కొ న్నారు. భక్తుల నీటి సమస్యను తీర్చుటకు స్వామివారి కొండపైన నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిపూజ చేయడం జరిగిందన్నారు. అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అలయంకు వచ్చే భక్తులకు రోడ్డు ఇబ్బందిగా ఉండటంతో కొత్త రహదారి కోసం మం డల ఇన్‌ఛార్జ్ బాలాజీ స్థలపరిశీలన చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ లక్ష్మినరసిం హ,తహ శీల్దార్ లక్ష్మినాయక్, ఆర్‌డబ్లూఎ స్‌జెఈ హరి,టిడిపి హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,ఎస్టీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు వెంకటే సు,మాజీ సర్పంచ్ పద్మావతి, వేణుగోపాల్‌రెడ్డి, బోయ రామాంజినేయులు, ప్రభాకర్‌రెడ్డి, సుదర శ్న్‌రెడ్డి,బోయ లక్ష్మినారా యణ, బోయ నిరంజన్, పి.యాలేరు జయ శీల, లోకనా థ్‌రెడ్డి ,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ధర్మవరపు బాలాజీ,టిడిపి నాయకులు

ఇంటింటా క్యాన్సర్ పరీక్షలు
- క్యాన్సర్‌పై విజయం కీమింగ్‌తోనే సాధ్యం - డిఎంహెచ్‌ఓ ఇబి దేవి

శింగనమల, నవంబర్ 14 ప్రభాతవార్త

ఇంటింటా క్యాన్సర్ పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిధిలోని కల్లుమడి, శింగనమల మండల కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఇబి దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలతో ఆమె మాట్లాడుతూ.. క్యాన్సర్‌పై విజయం కీమింగ్‌తోనే సాధ్య మని, గ్రామాల్లో వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు ప్రతి గృహం లోని 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఉచిత క్యాన్సర్ పరీక్షలు, ముఖ్యంగా నోరు, రొమ్ము, గర్భాషయ క్యాన్సర్‌తోపాటు దీర్ఘకాలిక జబ్బులైన బిపి, షుగర్, టిబి, లెప్రసీ, వ్యాధులకు పరీక్షలతోపాటు అవగాహన కల్పించాలన్నారు. యాప్‌లో వారి ఆహార అలవాట్లు, వ్యసనాలు, దీర్ఘకాలిక జబ్బులు, క్యాన్సర్ సంబంధించిన సమాచారాన్ని పొందు పర్చాలన్నారు. తదుపరి పరీక్షల కొరకు సెకండరీ విజిట్ అయిన మెడికల్ కాలేజీకి, స్విమ్స్ తిరుపతి, విశాఖ పట్నంలోని హోమీబాబా క్యాన్సర్ ఆసుపత్రుల ద్వారా ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవలు అందిస్తామని, ముఖ్యంగా 30 సంవత్సరాలు వయస్సు ఉన్న ప్రతి మహిళకు క్యాన్సర్ పరీక్షలు వారి అనుమతితో గోప్యంగా మహిళా వైద్య సిబ్బంది, సిహెచ్‌ఓతో పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం దాదాపు 6 నుంచి 9 నెలలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి-సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నారా యణస్వామి, తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నా యక్, డాక్టర్ తేజశ్విని, సూపర్‌వైజర్లు, సిబ్బంది, గంగాధర్; అశ్వర్థనారా యణ, హెల్త్ ప్రొవైడర్ దివ్యభా రతి, ఆరోగ్య క్యాకర్తలు తిరుపాలమ్మ, నాగరాజు, బాబాఫకృద్దీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న డిఎంహెచ్‌ఓ ఇబి దేవి

రాయలసీమ సహకార శిక్షణ కేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు

అనంతపురం అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం నగరంలోని రాంనగర్‌లో ఉన్న రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ అధికారిని అరుణకుమారి ఆదేశాల మేరకు అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఆపల్గొన్న స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్టర్ నారాయణ స్వామి సహకార జెండాను ఎగురవేయడం జరిగింది. ఈనాటి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.మురళీధర్ పాల్గొని మాట్లాడుతూ.. సహకార వ్యవస్థ భారతదేశంలో 1904 సంవత్సరంలోనే ఏర్పాటు జరగడం జరిగిందని స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో అనేక రాష్ట్రాలు వారివారి సహకార చట్టాలను ఏర్పాటు చేయసుకుని ఆ నియమాలను పాటిస్తూ నేటి ఈ సహకార వ్యవస్థను కొనసాగిస్తున్నాయని జాతీయ సహకార వారోత్సవాలను నవంబర్ 14వ ప్రారంభోత్సవ వేడుక, 20వ తేదిన ముగింపు వేడుకను రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో నిర్వహించడం చాలా శుభ పరిణామం అని ఈ సంవత్సరం యొక్క ముఖ్య నినాదమైన వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్రను పాటిస్తూ జిల్లాలోని అన్ని సహకార సంఘాలను కలుపుకొని వివిధ కార్యక్రమాల ద్వారా సహకార సంఘం ప్రాముఖ్యతను జిల్లాలోని అన్ని సంఘాల వారు ఈ వారం రోజులపాటు నిర్వహించడం అందులో నన్ను మొదటి రోజున జరిగే కార్యక్రమానికి భాగస్వామ్యం చేయడం నేను ఎంతో రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ సెంటర్‌లో ఉండే డిసిఎం, సిఏ శిక్షణార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజారెడ్డి, మహిళా అధ్యపకులు మేదని, నాగవీణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.మురళీధర్

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

బికెయస్‌లో గ్రంథాలయ వారెత్సవాలు ప్రారంభం

బుక్కరాయసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో 57వ జాతీ య గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వరకు జరుగుచున్నట్లు శాఖ అదికారి విజయ భాస్కర్ తెలిపారు. గురువారం గ్రంథాలయ వారో త్సవాలు సందర్భంగ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి వా రోత్సవాలను ప్రారంభిం చారు .అనంతరం అర్జున్ నాయక్ మాట్లడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం తగ్గించి పుస్తక పఠనం పెంచుకోవాలన్నారు. విద్యార్థులు మీ కలలను నెరవేర్చు కునేందుకు గ్రంథాలయంను ప్రతినిత్యం తప్పక సందరించి విజ్ఞా నాభివృద్ధి గావించుకొనవలెను. ఈ కార్యక్రమంలో వారితోపాటు సత్య నారాయణ, గ్రంథాలయ అధికారి విజయభాస్కర్,నాగరాజు, ఈశ్వం య్య, ముసలన్న, రామాంజినేయులు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధం వేడుకలు

బుక్కరాయసముద్రం, నవంబర్ 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో హిందూ,ముస్లిం సోదరులకు ఐక్యతగా విరాజిల్లుతున్న మండల కేంద్రంలోని దైవ స్వరూపులైన హజరత్ సయ్యద్ షావలి.బీబి మరి యంబీల గంధం మహోత్సవాన్ని గురు వారం భక్తిప్రద్దలతో నిర్వహించారు .పవిత్ర గంధంను ప్రత్యేక పూల డెకరేషన్లతో రంగురంగుల విద్యుత్ అలంకరణల మధ్య ఫకీర్ల డప్పులతో జల్సాగా బయలుదేరి దర్గాలోకి చేరింది. బనగానపల్లి స్వామి హజరత్ సయ్యద్ అహ్మద్‌భాషా ఖాద్రి కుమారులు హుసేన్‌భాదుషా ఖాద్రి ఆధ్వర్యంలో సలాం ఫాతెహా ఖానీ నిర్వహించారు. అనంతరం భక్తాదులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలలనుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో హజరత్ సయ్యద్ స్వాములవారు

విద్యార్థుల ఆపార్ అప్‌డేషన్ త్వరితగతిన పూర్తి చేయండి

శింగనమల, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా విద్యార్థుల ఆపార్ అప్డేషన్ త్వరితగ తిన పూర్తి చేయాలని ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. విద్యార్థుల అప్‌డేషన్ ప్రక్రియల

04ATP14_04ATP14.qxd 14-11-2024 PM 11:17 Page 1

ఎండియు ఆపరేటర్ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు పరిష్కరించండి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఎండియు ఆపరేటర్ల ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బండా రు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగ దారుల శాఖ మంత్రి నాదెండ్లమనోహర్‌ను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిసి ఎండియూ ఆపరేటర్ల ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రేషన్‌కార్డు దారులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేసేందుకు నియమించిన ఎండియు ఆపరేటర్లుఉద్దేశ్య పూర్వకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను పలుచన చేసేం దుకు ప్రయత్నం చేస్తున్నారని, మంత్రి వెంటనే ఈ విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకో వాలని, గతంలో ఎండియు ఆపరేటర్లు అవినీతికి పాల్పడిన విషయాలను సైతం ఆమె ప్రస్తావించారు. నిజంగా అర్హులైన పేదలకు కొత్త రేషన్‌కార్డులు అందేలాచూడాలని, రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి చౌకధాన్యం డిపో ద్వారా అందేలా చూడాలని ఆమె చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏపి పౌర సరఫరాల శాఖ మంత్రికి వినతిపత్రం అంద జేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఇంత త్వరగా మా కష్టాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి గుర్తిస్తారనుకోలేదు

- రజక, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న - సీఎం చంద్రబాబు, నారాలోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటికి మా కృతజ్ఞతలు

మాట్లాడుతున్న రజక, నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న

అనంతపురం అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

పార్టీ కోసం గత కొన్నేళ్లుగా ఎంతో కష్టపడుతున్నామని, అయితే మా కష్టాన్ని ఇంత త్వరగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గుర్తిస్తారనుకోలేదని రజక, నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభి వృద్ధి కార్పోరేషన్ల డైరెక్టర్లు పరమే శ్వర్, కడియాల కొండన్న అన్నారు. ప్రభుత్వం తాజాగా కార్పోరేషన్ల డైరె క్టర్ల ప్రకటన నేపథ్యంలో ఈ ఇద్దరు నాయకులు పద్మశాలి ఫెడరే షన్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్‌లతో కలిసి అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారికి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు తరలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు ఈ పదవులు వచ్చేలా చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిని, పదవులు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌లను ఎప్పటికీ మరువలేమన్నారు. వాస్తవంగా ఎంతో మంది నాయకులు పదవుల కోసం పోటీ పడినప్పటికీ ఎమ్మెల్యే దగ్గుపాటి మా కష్టాన్ని గుర్తించి, మమ్మల్ని ప్రతిపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు నిట్టూరు శివాజీ, రామాంజి, సుధాకర్, రమేష్, రామకృష్ణ, మారుతి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామని శింగనమల ఎస్ఐ శరత్ చంద్ర అనారు. గురువా రం మండల పరిధిలోని పెం˘వలి గ్రామంలో యాంటీ డ్రగ్స్, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమా దాలు, కేబుల్ వైర్లు దొంగ తనాలు, అక్రమ ఇసుక రవా ణాపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని, అట్టి వారి వివరాలను తమకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హలో విద్యార్థి ఛలో విజయవాడ

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోసం నవంబర్ 18వ తేది విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమం విజయవంతం కోసం అనంతపురం ఆర్ట్ స్ కళాశాలలో పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ ఇంజినీరింగ్, బిఫార్మసీ, సిఫార్మసీ వంటి ఉన్నతమైన విద్యలో మూడు విడతల వరకు వసతి దీవెన విద్యాదీవెన 3480 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటి సాధన కోసం విద్యార్థుల పక్షాన గళం వినిపించడం కోసం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా విజయవాడలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణ అధ్యక్షులు భీమేష్, పట్టణ ఉపాధ్యక్షులు సోము విజయ్, పట్టణ నాయకులు గణేష్, సాయి, పరమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కూడేరులో ఘనంగా బాలల దినోత్సవం

బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కూడేరు, నవంబర్ 14 ప్రభాతవార్త

కూడేరు మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్ విద్యా సంస్థల యాజమాన్యం శివరావు ఫంక్షన్ హాల్‌లో గురువారం రోజున జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ శివం ాముడు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. భారత మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, నేటి బాలలే రేపటి పౌరులు అని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ ఉన్నతస్థానాలకు వెళ్లే విధంగా విద్యను అభ్యసించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, వారి ప్రసంగం చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కె స్కూల్‌లో చిల్డ్రన్స్ డే

సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్న చిన్నారులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

నగర శివారు రద్రం పేట సమీపంలో ఉన్న ఎస్ఆర్‌కె హై స్కూల్‌లో గురువారం చిల్డ్రన్స్ డేను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సునీత, డైరెక్టర్ రాజా రమేష్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. విద్యార్థులకు హ్యాపీ చిల్డ్రన్స్‌డే శుభాకాంక్షలు తెలిజేశారు. అనంతరం విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో అట్టహాసంగా బాలల దినోత్సవం

సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ.. నవంబర్ 14న భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నెహ్రూకి బాలలంటే చాలా ఇష్టం కావున ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకునా ్నయి.

అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్

అహుడ చైర్మన్ టిసి వరుణ్‌ను సన్మానిస్తున్న జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్

అనంతపురం కల్చరల్, నవంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా జనసేన పార్టీకి దశాబ్ద కాలంగా సుదీర్ఘ సేవలు అందించిన టిసి వరుణ్ అహుడా చైర్మన్‌గా నియమితులైన శుభ సందర్భంగా అనంతపురం నగరంలోని వారి స్వగృహంలో జనసేన నాయకులు బళ్లారి అనిల్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అహుడా చైర్మన్ పదవికి పరుణన్న మరింత వన్నె తెస్తారని, ఇలాంటి పదవులు ఆయన మరిన్ని అలంకరించాలని బళ్లారి అనిల్‌కుమార్ ఆకాంక్షించారు.

ఘనంగా మోక్షిత్‌స్కూల్‌లో చిల్డ్రెన్స్‌డే వేడుకలు

చిల్డ్రెన్స్‌డే వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి, చిల్డ్రన్స్‌డే వేడుకలను మోక్షిత్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి చెప్పడం జరిగింది. పిల్లలు కూడా నెహ్రూ గురించి ఉపన్యసించారు. అలాగే చిలెడన్స్‌డే సందర్భంగా గేమ్స్ నిర్వహించారు. వాటిలో గెలుపొందిన వారికి బహుమతులను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాల్గొన్నారు.

ఘనంగా మినర్వా పాఠశాలలో బాలల దినోత్సవం

బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక అశోక్ నగర్ మినర్వా పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం గనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, చిన్నారులనుద్దేశించి బాలల దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. నెహ్రూ వేషధారణలో వచ్చిన చిన్నారులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి షఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులతోపాటు ఉపాధ్యాయులు కూడా సంతోషంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు.

అట్టహాసంగా సాగిన అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు స్వాగతయాత్ర

టిసి వరుణ్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

టిసి వరుణ్‌కు స్వీట్ తినిపిస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ అహుడా చైర్మన్ హోదాలో మొదటిసారి అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా సంబరాలు మిన్నంటాయి. అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు అట్టహాసంగా స్వాగతం పలికేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వున్న జనసేన నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అనంత జిల్లా పొలిమేరలో వున్న బాటసుంకులమ్మ దేవాలయంలో టిసి వరుణ్ దంపతులు ప్రత్యేక పూజల అనంతరం భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా బయలుదేరారు. జాతీయ రహదారి పొడవునా జనసైనికులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం సుమాంజలులు పలికారు.

భారీ గజమాలతో అఖండ స్వాగతం :

అనంతపురం గుత్తిరోడ్డు ఐదులైట్ల సర్కిల్‌లో జనసేన నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శి సంజీవరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ ఆధ్వర్యంలో గజమాలతో అఖండ స్వాగతం పలికారు. నగరంలోని అంబేద్కర్ స్టైటవర్ దిగిన తరువాత భారీ ర్యాలీగా వస్తున్న టిసి వరుణ్‌కు నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో జనసైనికులు ఘనస్వాగతం పలికారు. భారీ గజమాల వేసి విశేష స్వాగతం పలికారు. అదేవిధంగా జనసేన భగత్‌సింగ్ విద్యార్థి విభాగం సిద్ధు, వెంకటసాయి, విద్యార్థి నాయకులు పాపిరెడ్డిపల్లి పృథ్వి, వినోద్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనస్వాగం పలికారు. నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లోకి టిసి వరుణ్ ర్యాలీ రాగానే జోరు వర్షంలో కూడా చెరగని అభిమానంతో డప్పు వాయిద్యాలతో చిందులు వేశారు. భారీ వర్షంలోనూ కార్యకర్తలు చెక్కు చెదరకుండా టిసి వరుణ్ నివాసం వరకు ర్యాలీలో కొనసాగడం విశేషం,

ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధిలో అధినేత పవన్‌కళ్యాణ్ మార్క్ చూపుతాంన :

ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక భూమిక పోషించే అహుడా సంస్థ అభివృద్ధిలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మార్క్ చూపిస్తామని అహుడా చైర్మన్ టిసి వరుణ్ మీడియా ముఖంగా తెలిపారు. జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు అండగా వుంటానన్నారు. అనంతపురం నగర అభివృద్ధి విషయంలో అందరిని సమన్వయం చేసుకుని ముందుకెళతామన్నారు. కూటమి నేతల పరస్పర సహాయ సహకారాలతో విశేష అభివృద్ధికి బాటలు వేస్తామని టిసి వరుణ్ పునరుద్ఘాటించారు.

అమ్మానాన్న ఆశీస్సులు : అహుడా చైర్మన్‌గా నియమితులైన అనంతరం అనంతపురంలోని తన స్వగృహానికి భారీ ర్యాలీగా చేరుకున్న టిసి విరుణ్‌కు వీర మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ తల్లిదండ్రులు టిసి నీరజ, టిసి కిషోర్‌లకు పాదాభివందనం చేశారు

సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

ప్రతిజ్ఞ చేయిస్తున్న జాయింట్ కలెక్టర్, తదితరులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలో ని జిల్లా సెంట్రల్ బ్యాంకులో 71వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సహకార జెండాను జెసి ఎగురవేసి సహకార గీతం పాడి సహకార ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20వతేదీ వరకు సహకార వారోత్సవాలను నిర్వహి ంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. 14న సహకార మంత్రిత్వశాఖ నూతన కార్యక్రమాల ద్వారా సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, 15న సహకార సంఘాల్లో నూతన ఆవిష్కరణలు, సాంకేతిక సుపరిపాలన, 16న వ్యవస్థాపకత, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాల పాత్ర, 17న సహకార సంస్థలు వ్యాపార ప్రాయోజిత సంస్థలుగా రూపాంతరం చెందడం, 18న సంఘాల మధ్య సహకారాన్ని పెంఎందించడం, 19న మహిళలు, యువత, బలహీన వర్గాల కొరకు సహ కార సంఘాలు, 20న సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఒ అరుణకుమారి, డిసిసిబి సిఇఒ సురేఖారాణి, డిఎల్‌సిఒ ప్రభాకర్‌రెడ్డి, బ్యాంకు, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు

మాట్లాడుతున్న జెఎల్ మురళీధర్

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని రాంనగర్‌లో వున్న రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో గురువారం జిల్లా కో ఆపరేటీవ్ అధికారి అరుణకుమారి ఆదేశాల మేరకు అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా స్పెషల్ కేడర్ డిప్యూటి రిజిస్టర్ నారాయణస్వామి, సహకార జెండాను ఎగురవేశారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్ పాల్గొన్నారు. జాతీ య సహకార వారోత్సవాలు 14 నుండి 20వతేదీ వరకు జరుగుతా యన్నారు. ఇందులో భాగంగా శిక్షణ సెంటర్‌లో వుండే డిసిఎంసిఎ శిక్షణార్థులకు వ్యాసర చన పోట ీలను నిర్వహిం చారు. ఈ కార్యక్ర ంమలో డిప్యూటి రిజిస్టార్ రాజారెడ్డి, మహిళా అద్యాపకులు మేద, నాగవీణ, తదితరులు పాల్గొన్నారు.

స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోండి

- ప్రభుత్వ వైద్యులు

పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాల్లో ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, ఆశావర్కర్లు ఇంటింటి సర్వే నిర్వహించి క్యాన్సర్‌కు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీనివాసబాబు, డాక్టర్ అమర్నాథ్ ప్రజలకు తెలియచేశారు. హెల్త్ సిబ్బంది, ఆశాకార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రొమ్ము, నోటి, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు సంబంధించి ఇంటి వద్దనే స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రజలు ముందస్తు పరీక్షలు చేయించుకుని క్యాన్సర్ నుండి రక్షణ పొందాలన్నారు,. గుట్కా, పాన్, పొగాకు వంటి వాటికి దూరంగా వుండాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

టమోటా మండీని తనిఖీ చేసిన డిపిఓ

టమోటాల మండిలను తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త : అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలోని టమోటాల మండీలను పంచాయతీ కార్యదర్శి యు.హీదయాతుల్లా తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు తనిఖీ నిర్వహించారు. అదేవిధంగా రుద్రంపేట గ్రామపంచాయతీ లోని కంఫర్ట్ అపార్ట్మెంట్ సమీపంలో కొత్తగా వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరడంతో ఆ పనుల గురించి స్థానిక ప్రజలతో కలిసి డీపీఓ, కార్యదర్శి తనిఖీ నిర్వహించారు.

అహుడా చైర్మన్ వరుణ్‌కి ఘన స్వాగతం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ల తో నివాళులు అర్పిస్తున్న టిసి వరుణ్

పామిడి, నవంబర్ 14 ప్రభాతవార్త

అహుడా చైర్మన్‌గా నియమి తులైన మొదటిసారి జిల్లాకు విచ్చేసిన టిసి.వరుణ్‌కి గురువా రం పామిడిలో ఎన్డీఏ పార్టీల శ్రేణులు ఘనస్వాతం పలికారు. పట్టణంలోని భారత రాజా ్యగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్ర హానికి జనసేన పార్టీ అధ్యక్షు లు ధనుంజయ, నియోకవర్గం స్మన్వ యకర్త వాసగిరి మణికంఠతో కలిసి అహుడా చైర్మన్ టిసి వరున్ నివాలులు అర్పిం చారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ.. అబివృద్ధి సంక్షేమ మమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అహుడా చైర్మన్‌గా అవకాశం కల్పించిన మ ఉఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించిన ఆయన ఉమ్మడి అనంతపురంజిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. అనంతరం జనసేన పార్టీ అధ్యక్షులు ధనుంజయ అహుడా చైర్మన్ టిసి. వరుణ్‌ని గజ మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శిలు వేణుగోపాల్, జగదీష్, కార్యదర్శి ఓబులేసు, శ్రీనివాసులు, లాలూస్వామి, దాఖ్యానాయక్, మురళి, అర్జున్, రాము, అజ్జల్, నబిరసూల్, రవికుమార్, నక్కల రామాంజినేయులు, షేక్షావలి, శరత్‌కుమార్, వీర ప్రతాప్, రాజు, నవీన్, రవితేజ, నాగేంద్ర, సందీప్ కుమార్, రమేష్, బిజెపి అధ్యక్షులు అంజినాయక్, టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.